సాక్షి
WWW.SAKSHI.COM

# ఆంగ్లంలోకి భీమన్న 'పాలేరు'



పుస్తకం ఆవిష్కరిస్తున్న భరద్వాజ, శివారెడ్డి, హైమావతి తదితరులు

నాంపల్లి,న్యూస్‌లైన్: మహాకవి బోయి భీమన్న 103వ జయంతిని గురువారం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఘనంగా నిర్వహించింది. జ్ఞానపీఠ్ పురస్కార విజేత డాక్టర్ రావూరి భరద్వాజ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి కాకి మాధవరావు ఆంగ్లంలోకి అనువదించిన భీమన్న 'పాలేరు' నాటకం పుస్తకాన్ని ఈ సందర్భంగా ఆవిష్కరించారు. మాధవరావు మాట్లాడుతూ 'పాలేరు' నాటకానికి ఎంతో మంది పాలేరు బిడ్డలు స్ఫూర్తి పొంది ఉన్నతాధికారులయ్యారని, వారిలో తానూ ఒకడినన్నారు. వర్సిటీ ఉపకులపతి ఆచార్య ఎల్లూరి శివారెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బోయి భీమన్న పేరుతో పురస్కారాలు ప్రదానం చేసేందుకు ప్రభుత్వం రూ.10 లక్షలు మంజూరు చేసిందన్నారు. కార్యక్రమంలో కాకి మాధవరావు, మాజీ ముఖ్య కార్యదర్శి డాక్టర్ ఎస్.చెల్లప్ప, పాత్రికేయులు సతీష్ చందర్, బోయి భీమన్న సతీమణి హైమావతి, బోయి భీమన్న సాహితీ పీఠం కన్వీనర్ సంజీవరావు, రిజిస్ట్రార్ ఆచార్య కె.ఆశీర్వాదం తదితరులు ప్రసంగించారు.